

జూలై -2025





# జూలై, 2025

## విషయ సూచిక

జూలై, 2025

సంపుటి-4
సంచిక-7



| | | |
|---|---|---|
| 01 | సంపాదకీయం | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 03 | శ్రీ గణేశ పురాణం | శ్రీమతి పాలగుమ్మి శ్రీవిద్య |
| 04 | శ్రీ వేంకటేశ్వర రహస్యం | శ్రీమతి నడుముక్కల శ్రీకరి |
| 05 | పురాణంలో మహిళలు | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 06 | ఐశ్వర్యయోగం | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 07 | ఋషిచరిత్ర | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 08 | కాశీ కథలు | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 09 | స్తోత్రమాలిక | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 10 | గురుదేవుల జీవన కవనము | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |


శ్రీ మహాగణాధిపతయే నమః     శ్రీ గురుభ్యోనమః     శ్రీ మాత్రే నమః

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి ప్రవచనముల కొఱకు, శ్రీ ప్రణవపీఠం సమాచారము కొఱకు క్రింద ఇవ్వబడిన వెబ్సైటు ను సందర్శించగలరు.

https://srivaddipartipadmakar.org

© All copyrights are reserved with Sri Pranava Peetam, Eluru.




"నేను వైకుంఠాన్ని విడిచి అయినా ఉంటాను కానీ నా భక్తులను మాత్రం విడిచి ఉండలేను" అనేది శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రతిజ్ఞ. స్వామి ఆ ప్రతిజ్ఞను నిలబెట్టుకుంటున్న విధానాన్ని కనులకు కట్టి చూపించే అద్భుత రచన 'శ్రీ వెంకటేశ్వర విలాసం'. స్వామి వారి నివాస స్థలమైన తిరుమల, తిరుమల లోని వివిధ తీర్థములు, వివిధ పర్వతములు, దేవాలయములు, వాటి మహత్తుతో పాటు వాటిని దర్శించవలసిన విధి విధానములు సరళంగా, వివరంగా మనసుకు హత్తుకునే విధంగా వివరించ బడిన ఈ గ్రంథం పఠించిన వారు నిస్సందేహంగా ఆధ్యాత్మిక బల సంపన్నులు కాగలరు.

పూజ్య గురుదేవులు అందించిన పుస్తకముల కొఱకు:

https://shop.srivaddipartipadmakar.org

# సంపాదకీయం

## వ్యాసపూర్ణిమ - గురు మహిమ

“**వ్యాసమహర్షి** ఆషాడ పూర్ణిమ నాడు జన్మించాడు. ఆయన జన్మించిన ఆ పూర్ణిమను గురుపూర్ణిమగా దేవఋషులు నిర్ణయించారు. వేదాలను విభజించినవాడు, పురాణకర్త, ధర్మనిర్ణేత అయిన వ్యాసుడే జగద్గురువు. కనుక ఆషాడ పూర్ణిమనాడు ఆయనను పూజించడం మానవ ధర్మం 'గు' అంటే అంధకారము, 'రు' అంటే నిరోధకము. అజ్ఞానం అనే అంధకారాన్నితొలగించి విజ్ఞానమనే జ్యోతిని చూపించేవాడు గురువు. ఇది గురు శబ్ద నిర్వచనం. గురుస్థానం సాటిలేనిది. వ్యాస పూర్ణిమనాడు జ్ఞాని అయిన గురువుని పూజించటం జీవ ధర్మం.


> వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే।
> నమో వై బ్రహ్మనిధయే వాశిష్ఠాయ నమోనమః ॥


ఈ శ్లోకాన్ని బట్టి వ్యాసునికి విష్ణునికి అవతారం అని తెలుస్తుంది. భాగవతంలో వ్యాసుడిని విష్ణుని 22 అవతారాలలో ఒక అవతారంగా వర్ణించబడినది. వేదవ్యాసుడు అనంతంగా ఉన్న వేదాల్ని విభజించి, పైలునకు ఋగ్వేదమును, వైశంపాయనునకు యజుర్వేదమును, జైమినికి సామవేదమును, సుమంతునకు అధర్వణవేదమును అందించాడు. అనంతరం అష్టాదశ పురాణాల్ని రచించాడు. బ్రహ్మసూత్రాల్ని వివరించాడు. భారతమనే పంచమ వేదాన్నీ రచించాడు. పరమపుణ్యప్రదమైన ఈ దివసం గురుశిష్యులబంధాన్ని యుగయుగాలనుండి తెలియజేస్తుంది. భగవంతుడు కూడా అవతారం ఎత్తినప్పుడు గురు సేవ చేశాడు కావున తప్పక ఈనాడు గురువును పూజించాలి

> గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
> గురుస్సాక్షాత్ పరం బ్రహ్మ తస్మై శ్రీగురవే నమః॥

తన కడుపులో ఉన్న కచుడు బ్రతికితే తన పొట్ట చీల్చుకొని బయటకు వస్తాడనీ, దానివల్ల తనకు మరణం సంభవిస్తుందని తెలిసి కూడా శుక్రుడు కచునికి మృతసంజీవనీ విద్యను ప్రసాదించాడు. దీనిని బట్టి శుక్రునికి శిష్యునిపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుంది. ఈ ఘట్టం గురుశిష్యుల అనుబంధాన్ని తెలియజేస్తుంది. అందువలన తమ గురువులను వ్యాసునిగా భావించి సత్కరించి తరించాలి. భగవత్స్వరూపులైన గురువులు అందించే ఆశీస్సులు శిష్యులందరూ గ్రహించి అభివృద్ధి పొందాలని అనేక మంగళాశాసనములు చేస్తున్నాను.

వద్దిపర్తి పద్మాకర్






# విద్యానిధి



పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి అనుగ్రహంతో విద్యానిధి కార్యక్రమమును శిష్యులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా కథామృతం పేరుతో శ్రీమతి మైసూర్ రాణి గారు పిల్లలకు కథలను చెప్తున్నారు. ఈ కథామృతం ద్వారా అనేక మంది చిన్నారులకు నీతి కథలు, భక్తి కథలు, మహాత్ముల కథలు అనేకం పిల్లలకు తెలియజేసారు శ్రీమతి మైసూర్ రాణి గారు.కథలను చెప్పడమే కాకుండా పిల్లలతో కథలను యూట్యూబ్ లైవ్ ద్వారా చెప్పించారు.




విద్యానిధి, వేద గణితం కార్యక్రమం ద్వారా అనేక మంది చిన్నారులు వేద గణితమును నేర్చుకున్నారు. చిన్నారి లోచన కుడా ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.చిన్నారి లోచన వారి ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ పొంది పాఠశాలలో నిర్వహించిన పోటీలలో మొదటి బహుమతిని గెలుచుకున్నారు



# శ్రీ గణేశ పురాణం

**పార్వతీ** దేవి కోపం జగత్ప్రళయం కాగలదని భావించిన శ్రీమహావిష్ణువు వామనరూపం ధరించి అక్కడ ప్రత్యక్షమయ్యాడు. అందరూ ఆయనకు నమస్కరించారు. కృష్ణుడు వారితో ఇలా అన్నాడు – ఇక్కడి ప్రళయాన్ని ఆపడానికి నేను రావలసి వచ్చింది. ఈ రాముడు నాకు కూడా శిష్యుడే. తొందరపడి గణపతి దంతాన్ని విరగగొట్టి అపకారం చేసినప్పటికీ ఈతడు సంపూర్ణ గురు భక్తుడు.

శ్లోII గురుః తస్మాచ్ఛత గుణో విద్యా మంత్రప్రదాయకః
అజ్ఞాన తిమిరాచ్ఛన్నం జ్ఞాన దీపేన చక్షుషా
యః సర్వార్థం దర్శయతి తత్పరో నైవ బాంధవః
(బ్ర.వై.పు.తృతీయ ఖండం.అ.44.శ్లో.63,64)


తండ్రి కంటె తల్లి గొప్పది. తల్లి కంటె అన్నదాత నూరురెట్లు గొప్పవాడు. కారణం అన్నం లేకపోతే ఈ శరీరమే నశిస్తుంది. అన్నం పెట్టేవాడు విష్ణుస్వరూపుడు. అన్నదాత కంటె ఇష్టదేవుడు నూరురెట్లు గొప్పవాడు. ఇష్ట దేవత కంటె నూరురెట్లు గొప్పవాడు, విద్యను, మంత్రోపదేశాన్ని చేసే గురువు. అజ్ఞానమనే చీకటి ఆవరించి ఉన్న ఈ విశ్వాన్ని జ్ఞానమనే దీపసాహాయ్యంతో సర్వం చూపించే గురువు కంటే ఆత్మీయుడు బంధువు మరొకడు లేడు.

శ్లోII గురు దత్తేన మంత్రేణ తపసేష్ట సుఖం లభేత్
సర్వజ్ఞత్వం సర్వ సిద్ధిం తత్పరో నైవ బాంధవః II
(బ్ర.వై.పు.తృతీయ ఖండం.అ.44.శ్లో.65)

గురువు ఇచ్చిన విద్య వల్ల మానవుడు అన్ని చోట్లా విజయాన్ని పొందగలడు. అందువల్లనే గురువు అందరి కంటె గొప్పవాడు. పూజింపదగినవాడు. దరిద్రుడు అయినా, పతితుడైనా, క్షుద్రుడైనా గురువు గురువే. గురువును లోకువగా చూసేవాడు ఎంత గొప్పవాడైనా పతనమౌతాడు. గురువును చులకనగా చూసేవాడి తీర్థయాత్రలు ఫలం ఇవ్వవు. అటువంటివాడు చేసిన స్నానాలు పుణ్యం ప్రసాదించవు. విద్య వల్ల, ధనం ఉందనే అహంకారం వల్ల, మూర్ఖుడు గురువును పూజింపక, తిరస్కరించి, బ్రహ్మహత్యాది పాపాలు పొందుతాడు.

శ్లోII గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురురేవ పరం బ్రహ్మ గురుర్భాస్కర రూపకః
గురుశ్చంద్రః తథేంద్రశ్చ వాయుశ్చ వరుణోఽనలః
సర్వరూపోహి భగవాన్ పరమాత్మా స్వయం గురుః II
(బ్ర.వై.పు.తృతీయ ఖండం.అ.44.శ్లో.70,71)

గురువు బ్రహ్మ. గురువే విష్ణువు. గురువే మహేశ్వర దేవుడు. గురువు త్రిమూర్తులకు అతీతుడైన పరబ్రహ్మ. సూర్యుడు. చంద్రుడు. ఇంద్రుడు. వాయువు. వరుణుడు. అగ్ని. సర్వ స్వరూపుడైన భగవంతుడు గురువు. గురువు ప్రత్యక్షదైవం. అటువంటి గురువునకు ప్రదక్షిణం చేయడం భూమండలం చుట్టూ ప్రదక్షిణ చేయడంతో సమానం.



.. ఇంకా ఉంది

# శ్రీ వేంకటేశ్వర రహస్యము

శ్లో॥ నానేన సదృశో లోకే విష్ణుప్రీతి వివర్ధనః ॥

(స్కాం.పు.వేం.మా.అ.17.శ్లో.16)


**విష్ణువునకు** ప్రీతిని పెంచే క్షేత్రాలలో వేంకటాచలానికి సాటివచ్చే క్షేత్రం లేదు. వైశాఖమాసంతో సమానమైన మాసము, కృతయుగంతో సమానమైన యుగం, వేదంతో సమానమైన శాస్త్రం, గంగతో సమానమైన తీర్థం లేవు. అలాగే వేంకటాచలానికి సాటి అయిన క్షేత్రం లేనే లేదు.

శ్లో॥ న జలేన సమం దానం, న సుఖం, భార్యయా సమమ్
న కృషేస్తు సమం విత్తం న లాభో జీవితాత్పరః ॥

(స్కాం.పు.వేం.మా.అ.17.శ్లో.18)

నీటిని దానం చేయడం వల్ల వచ్చే ఫలం ఇంక దేనివల్లా రాదు. అందువల్ల జలదానంతో సమానమైన దానం, భార్య వలన వచ్చే సుఖంతో సమానమైన సుఖం, కృషి చేయడంతో సమానమైన ధనం (కృషి – అనగా కష్టించి పని చేయడం. ఇదే నిజమైన ధనం), ప్రాణాలతో బ్రతికి ఉండడం కంటె గొప్పలాభం, తపస్సును మించిన వ్రతం, అన్నం వల్ల కలిగే తృప్తి, కంటి చూపుతో సమానమైన వెలుతురు, వ్యవసాయానికి సాటివచ్చే పని, ధర్మంతో సాటి అయిన మిత్రుడు, సత్యంతో సమానమైన యశస్సు లేవు. అట్లే వేంకటాద్రికి సమానమైన దివ్యక్షేత్రం బ్రహ్మాండంలో మరొకటిలేదు. వేంకటాద్రిని తలచుకొన్నా, ఆ క్షేత్రమహిమను పొగడినా, ఆ క్షేత్ర కథలను విన్నా, పారాయణం చేసినా, ఇతరులకు వినిపించినా, సకల పాపాలు నశిస్తాయి. వేంకటాద్రికి నమస్కారం చేసినంత మాత్రాన సకల శుభాలు లభిస్తాయి. దేవతలు అనుదినమూ వేంకటాద్రికి అదృశ్యరూపంలో వచ్చి స్వామి వారిని దర్శించి వెళ్ళిపోతుంటారు. వేంకటాద్రిలో భువనబ్రహ్మాండాలలో గల అన్ని తీర్థాలు ఉన్నాయి. అన్ని మంత్రాలు ఉన్నాయి. అన్ని అవతారాలు ఉన్నాయి. ఇది ఉత్తమ తీర్థం.

....ఇంకా ఉంది



# పురాణం లో మహిళలు

## అనసూయ

**భారతీయ** సంస్కృతి స్త్రీలను గౌరవించే సంస్కృతి. ఇక్కడ స్త్రీలను శక్తి స్వరూపంగా కొలుస్తారు. పురాణాల్లో, ఇతిహాసాల్లో ఎందరో గొప్ప మహిళల గురించి చెప్పబడింది. వారిలో అనసూయ ఒక విశిష్టమైన వ్యక్తి. అనసూయ పాతివ్రత్యానికి, భక్తికి, సహనానికి, ధర్మనిరతికి ప్రతీకగా నిలుస్తుంది. ఆమె కథలు నేటికీ స్త్రీలకు స్ఫూర్తినిస్తాయి. అనసూయ మహర్షి అత్రి భార్య. అత్రి మహర్షి గొప్ప తపస్సు చేసి గృహస్థాశ్రమం శ్రేష్ఠమని భావించి అనసూయను వివాహం చేసుకున్నాడు. అనసూయ గొప్ప పతివ్రతగా పేరుగాంచింది. ఆమె కశ్యపుడు, అదితిల కుమార్తె అని పురాణాలు చెబుతున్నాయి. అనసూయ చిన్నతనం నుంచే భక్తిభావాలు కలిగి ఉండేది. ఆమెకు వేదాలు, పురాణాలపై మంచి అవగాహన ఉంది. అత్రి మహర్షిని వివాహం చేసుకున్న తరువాత, అనసూయ ఆయనకు పరిపూర్ణమైన భార్యగా నిలిచింది. ఆమె భర్తను దైవంగా భావించింది. అనసూయ పతివ్రతా ధర్మాన్ని తు.చ తప్పకుండా పాటించింది. ఆమె భర్త పట్ల అచంచలమైన భక్తిని కలిగి ఉంది. భర్తను సంతోషపెట్టడమే ఆమె జీవిత ధ్యేయంగా భావించింది. అనసూయ తన పాతివ్రత్య శక్తితో త్రిమూర్తులను సైతం మెప్పించగలిగింది. ఒకనాడు సరస్వతీ లక్ష్మీపార్వతులకు మహాపతివ్రత ఎవరు అనే సందేహం రాగా, వారు తమ భర్తలైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను ఈ విషయంగా ప్రశ్నించారట! ఆ విషయమై నారదుని ఎదుట భార్యలు అడిగిన ప్రశ్నకు త్రిమూర్తులు - మహాతల్లి అనసూయదేవి అని సమాధానం చెప్పారు. నారదుడు కూడా అనసూయదేవిని మించిన పతివ్రత లేదని అనడంతో ముగ్గురు తల్లులు ఆమె పాతివ్రత్యం ఎటువంటిదో మేము స్వయంగా చూడాలని తమ భర్తలను కోరారు. తమ భార్యలకే కాక, ముల్లోకాలకు ఆమె మహిమ తెలియపరచదలచి, త్రిమూర్తులు అత్రి మహాముని ఆశ్రమానికి చేరి, ఆమెను మారువేషాలతో భిక్ష కోరారట. అనసూయాదేవి తన పాతివ్రత్య మహిమతో ఆ వచ్చినవారు త్రిమూర్తులు అని గ్రహించి, వారికి భోజనం ఏర్పాట్లు చేయడానికి సంసిద్ధురాలుకాగా, ఆ త్రిమూర్తులు "అమ్మా! మాకు ఒక నియమం ఉంది. మేము మీ ఇంట భోజనం చెయ్యాలంటే నీవు వివస్త్రవై మాకు వడ్డన చెయ్యాలి. అందుకు నీవు కాదంటే మేము భిక్ష స్వీకరించం" అని చెప్పారట! ఆ తల్లి - అట్లాగే మీ కోర్కె తీరుస్తాను. అని చెప్పిందట. అపుడు అనసూయదేవి చేతిలో కొంత జలాన్ని తీసుకొని - వారిపై చల్లగా త్రిమూర్తులు పసిపాపలుగా అయ్యారు. తన పాతివ్రత్య మహిమతో అపుడు ఆ పిల్లలకు పాల బువ్వ పెట్టింది. ఆమె పాతివ్రత్య శక్తి ముందు వారి ప్రయత్నం నెరవేరలేదు. త్రిమూర్తులను పసిపిల్లలుగా మార్చి తన పాతివ్రత్య శక్తిని నిరూపించుకుంది.

.ఇంకాఉంది



# ఐశ్వర్యయోగం

శ్రీ మహాగణాధిపతయేనమః  శ్రీ మాత్రేనమః  శ్రీ గురుభ్యోనమః

ఆరోగ్యమే ఐశ్వర్యంగా భావించి జీవించే భక్తజనావళికి ఈ ఐశ్వర్యయోగం అమృతకలశం. సద్భక్తుల హృదయాలలో చేరిన మాలిన్యాన్ని తొలగించడానికి, సకల ఆరోగ్యసంపదలు అందరికీ అందజేయడానికి, శ్రీ లలితాసహస్రనామాలనే కుసుమాలను ఐశ్వర్యయోగంగా మలచారు సద్గురువులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు. లలితా సహస్రనామాలు అందరికీ సుపరిచితమే కానీ, ఏ నామాన్ని పారాయణం చేస్తే, తమ జీవనగమనాన్ని మార్చుకోవచ్చో తెలియజేసేదే ఐశ్వర్యయోగం. సమస్త జనులకు ఇది దివ్య ఔషధము

## 344 . క్షయవృద్ధివినిర్ముక్తా (ఓం ఐం హ్రీం శ్రీం క్షయవృద్ధివినిర్ముక్తాయై నమః)



అమ్మవారికి రూపం, గుణం, కర్మ లేవు. నిర్గుణ, అయినప్పటికీ గుణరూపకర్మలు ధరించి మనకు దర్శనం ఇస్తున్నది. అమ్మది దివ్యమంగళరూపం, స్వేచ్ఛారూపం, స్వయం భూ రూపం కాబట్టి క్షయం అనగా క్షీణనాశనాదులు కాని, వృద్ధి (పెరగడం వంటివి) కాని అమ్మవారికి ఉండవు. హాని వృద్ధుల నుండి విముక్తిని పొందిన అమ్మకు ఈ నామం సరియైనది. వేదాలు, స్మృతులు పరబ్రహ్మమును వర్ణిస్తూ అజో నిత్యః శాశ్వతోఽయం పురాణః అంటున్నాయి. అజః — పుట్టుకలేనిది. నిత్యః — ఎల్లప్పుడూ ఉండునది. శాశ్వతము అనగా నశించనిది. అందువల్ల అమ్మను ఈ నామంతో వాగ్దేవతలు స్తుతించాయి.

### మంత్రప్రయోగవిధానం — ఫలితం

81 రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఉదయం 8 గంటలలోపు ఈ మంత్రాన్ని జపిస్తే మంచి పదవి లభిస్తుంది. ఈ 81 రోజులు దర్భాసనంపై కూర్చొని రోజుకు 108 సార్లు జపించాలి. ఊరుదాటి వెళ్ళరాదు. అలా నియమంతో జపిస్తే మహాపదవి లభిస్తుంది. 27 రోజులు, రోజుకు 1008 సార్లు సూర్యోదయం లేక సూర్యాస్తమయ సమయాల్లో సూర్యునికి ఎదురుగా నిలబడి జపిస్తే మంచి ఉద్యోగం లభిస్తుంది. ఈ 27 రోజులూ శాకాహారం ఒంటిపూట స్వీకరించాలి. రాత్రి ఫలహారం చేయవచ్చు. 41 రోజులు జపిస్తే మంచిది. అమ్మవారి పటానికి జపం అయ్యాక బెల్లం నివేదించాలి. ఇంట్లో తమ మాటలు ఎవరూ పట్టించుకోవడం లేదని బాధపడేవారు నిత్యం 27 సార్లు దీన్ని జపిస్తే చాలు. అందరూ అనుకూలం అవుతారు.

... మరొక నామార్థ వివరణ వచ్చే సంచికలో


# అగస్త్యమహర్షి మహర్షి

**భారతీయ** సంస్కృతిలో ఋషుల పాత్ర అమోఘం. వీరిలో అగస్త్యమహర్షికి ప్రత్యేక స్థానం ఉంది. ఆయన్ను "దక్షిణాపథ సంస్కృతిజ్ఞుడిగా", "వేదవేత్తగా", "విజ్ఞానతేజస్సుగా" గుర్తిస్తారు. వేదజ్ఞానం, శాస్త్రీయ విజ్ఞానం, ధార్మిక పరిరక్షణకు సమర్పించబడిన ఆయన జీవితం మన సంస్కృతిని తీర్చిదిద్దినది. అగస్త్యమహర్షి చరిత్రలో ఒక గొప్ప ఋషి. అగస్త్యుడు నర్మదా నది ఒడ్డున ఉన్న గరుడేశ్వరం అనే ప్రదేశం వద్ద తపస్సు ఆచరించినట్లుగా చెబుతారు. భారతీయ సంప్రదాయం ప్రకారం అగస్త్యుడు చాలా భారతీయ భాషల్లో గొప్ప పండితుడు. ఋగ్వేదంలో 1.165వ శ్లోకం నుంచీ 1.191వ శ్లోకం వరకూ అగస్త్య మహర్షి, తన భార్య లోపాముద్రలు రాసినవేనని పురాణ కథనం. ఋగ్వేదమే కాక, ఇతర వైదిక సాహిత్యం కూడా వారు రాసారని ప్రసిద్ధి. అగస్త్యుడు ముఖ్యంగా రామాయణ, మహాభారతాలలో ప్రస్తావన ఉంది. తమిళ శైవ సాహిత్యంలో అగస్త్యుని శైవ సిద్ధునిగా వర్ణించారు. శాక్తేయం, వైష్ణవాలకు చెందిన పురాణాలలోనూ అగస్త్యుని ప్రస్తావన వస్తుంది. దక్షిణ ఆసియాలోని దేవాలయాలలో దొరికిన పురాతన శిల్పాలలో అగస్త్యుని విగ్రహం కూడా ఉండడం విశేషం. ఇండోనేషియాలోని జావా దీవిలో ఉన్న శివాలయంలో ఈ విగ్రహం లభ్యమైంది. పురాతన జాపనీస్ గ్రంథం "అగస్త్యపర్వ" అనేది అగస్త్యుని గురించి రాసిన పుస్తకమే. ఈ పుస్తకంలో అగస్త్యుని గొప్ప మహర్షిగా, గురువుగా వర్ణిస్తూ రాసారు. ఈ పుస్తకం 11వ శతాబ్దపు ముద్రణ ఇప్పటికీ లభ్యమవుతోంది.శ్రీ లలితా సహస్రనామ స్తోత్రములోనూ, అష్టోత్తర శత నమాలలోనూ, శ్రీదేవీ ఖడ్గమాలా స్తోత్రం లోనూ అగస్త్య మహర్షి, లోపాముద్రల నామాలూ వున్నాయి. వరాహ పురాణంలోని అగస్త్య గీత, స్కంద పురాణంలోని అగస్త్య సంహితలను మహర్షి రచించాడు. అగస్త్యుణ్ణి కలశజ, కుంభజ, కుంభయోని, మైత్రావరుణి అని కూడా అంటారు. అగస్త్యుని పేరు యొక్క ఉత్పత్తి ఎలా వచ్చిందన్నది సరిగా నిర్ధారణ జరగలేదు. ఒక కథ ప్రకారం "అగతి" అనే పూల చెట్టు పేరు నుంచి అగస్త్య అన్న పదం వచ్చిందని బావించారు. ఈ చెట్టును తమిళంలో "అకట్టి" అని పిలుస్తారు. అలా ఈ చెట్టు పేరు మీదుగా "అగస్తి" అన్న పేరు వచ్చిందని కొందరి అభిప్రాయం. ఇంకొందరు అగస్త్య అన్న పేరు 'అజ్' లేదా 'అంజ్' అన్న పదం నుంచి పుట్టిందని చెబుతారు. 'అజ్' అంటే ప్రకాశించేది, చీకటిని వెలిగించేది అని అర్ధం. దక్షిణ ఆసియాకు చెందిన ఆకాశంలో 'సిరియస్' అనే నక్షత్రం పక్కన ఉండే 'కనపస్' అనే నక్షత్రాన్ని భారతీయులు 'అగస్త్య తారగా' పిలుస్తారు. ఈ నక్షత్రం రెండవ అతిప్రకాశవంతమైనది. ఇరానియన్ భాషలో 'గస్త' అంటే పాపం అని అర్ధం. 'అగస్త' అంటే పాపం చేయనివాడు అని అర్ధం. దక్షిణ భారతీయులు 'అగస్తి', 'అగతియార్' అని కూడా ఈ పేరును రాస్తారు. ఋగ్వేదంలో కొన్ని శ్లోకాలు అగస్త్యునిచే రచింపబడ్డాయని పురాణోక్తి. కానీ వాటిలో అతను జీవితం గురించి ఎక్కడా ప్రస్తావన లేదు. అగస్త్యుని మూలాలు పౌరాణికమైనవి. మిగిలిన ఋషులులాగా అగస్త్యుడు మాతృగర్భమున పుట్టలేదు. వరుణుడు, మిత్రుడు(సూర్యు)యజ్ఞంచేస్తుండగా, ఊర్వశి ప్రత్యక్షమవు తుంది. ఆమెను చూసి మోహం పొందిన వారిద్దరి వీర్యాలు అక్కడే ఉన్న ఒక కుండలో పడ్డాయి. ఆ కుండయే గర్భస్థానం. ఈ కుండలోనే అగస్త్యుడు, తన కవలసోదరుడైన అయిన వశిష్ఠునితో కలసి పెరుగుతాడు. అగస్త్యుడి భార్య

.ఇంకాఉంది

# కాశీ కథలు

## దివోదాసుని వృత్తాంతం



**ఓ మహారాజా!**నువ్వు మహా పరాక్రమవంతుడవు గొప్ప శక్తివంతుడవు, రాజ్యమును అద్భుతంగా పరిపాలించిన రాజువు,నీకు సాటి మరొకరు ఈ లోకంలో లేరు.నీవు చంద్రుడి వలే శీతలత్వం కలిగినవాడివి,సూర్యతేజస్సు కలిగినవాడివి అగ్నివలె ప్రతాపం కలిగినవాడివి, నీ గుణగణములను ఎంత ప్రశంసించినను తక్కువే అవుతుంది. నీ పరాక్రమము చాలా గొప్పది . నీ శక్తి బ్రహ్మ శక్తి తో సమానమైనది. సంహారంలో రుద్రుడవు ,పాలనలో విష్ణువు ,విధానంలో బ్రహ్మవు . నీవు సర్వదేవ శక్తి స్వరూపుడవు. నీకు శుభం కలుగు విషయములు కొన్ని చెప్పెదను వినుము. ఓ రాజా! ఈనాటి నుండి పదునెనిమిదవ రోజున ఉత్తరదేశస్తుడగు గొప్ప బ్రాహ్మణుడు నీకు ఉపదేశమును ఇచ్చును , అతడు చెప్పినట్టుగా చేయి,అతడు నీకు దివ్య మార్గము చూపుతాడు నీ మనసులోని కోరికలు సిద్ధిస్తాయి, నీ బాధ శాంతిస్తుంది అని వృద్ధ బ్రాహ్మణ రూపంలో ఉన్న గణపతి రాజు అనుమతితో తిరిగి తన ఆశ్రమమునకు వెళ్లి పోయాడు . ఈ విధంగా గణపతి దివోదాసు రాజ్యంలో ప్రవేశించి సామాన్యులను, అంతః పురవాసులను ,దివోదాసును మెప్పించి శివ కార్యమును నెరవేర్చెను.శివుడు చెప్పిన పనిని చెయ్యటంలో విజయం సాధించిన తర్వాత విఘ్నేశ్వరుడు 56 రూపములను ధరించి కాశీ యందు నివసించసాగాడు. ఎనిమిది ఆవరణములుగా 56 రూపములతో గణపతి కాశీయందు స్థిరముగా నివాసముండెను. ఒక్కొక్క ఆవరణలో ఎనిమిది గణపతి రూపములను ధరించి కాశీక్షేత్రంలో ఉంటూ ఈనాటికీ భక్తులను అనుగ్రహిస్తున్నారు

.ఇంకాఉంది

# శ్రీ సుబ్రహ్మణ్య పంచరత్న స్తోత్రం

షడాననం చందనలేపితాంగం మహోరసం దివ్యమయూరవాహనం।

రుద్రస్యసూనుం సురలోకనాథం బ్రహ్మణ్యదేవం శరణం ప్రపద్యే ॥ 1 ॥

జాజ్వల్యమానం సురవృందవంద్యం కుమార ధారాతట మందిరస్థం।

కందర్పరూపం కమనీయగాత్రం బ్రహ్మణ్యదేవం శరణం ప్రపద్యే ॥ 2 ॥

ద్విషడ్భుజం ద్వాదశదివ్యనేత్రం త్రయీతనుం శూలమసీ దధానం।

శేషావతారం కమనీయరూపం బ్రహ్మణ్యదేవం శరణం ప్రపద్యే ॥ 3 ॥

సురారిఘోరాహవశోభమానం సురోత్తమం శక్తిధరం కుమారం।

సుధార శక్త్యాయుధ శోభిహస్తం బ్రహ్మణ్యదేవం శరణం ప్రపద్యే ॥ 4 ॥

ఇష్టార్థసిద్ధిప్రదమీశపుత్రం ఇష్టాన్నదం భూసురకామధేనుం।

గంగోద్భవం సర్వజనానుకూలం బ్రహ్మణ్యదేవం శరణం ప్రపద్యే ॥ 5 ॥

యః శ్లోకపంచమిదం పఠతీహ భక్త్యా। బ్రహ్మణ్యదేవ వినివేశిత మానసః సన్।

ప్రాప్నోతి భోగమఖిలం భువి యద్యదిష్టం। అంతే స గచ్ఛతి ముదా గుహసామ్యమేవ ॥



# గురుదేవుల జీవన కవనము

## ఏకత్రింశతిః అధ్యాయః



పీఠం ప్రారంభించగానే అశేష సంఖ్యలో భక్త జనము దర్శనార్థము వచ్చారు . ఉద్యోగ సమస్యలు లేకపోవడం వలన గురుదేవులు ప్రవచనములు,యాత్రలు ,శ్రీ చక్ర పూజలు చేస్తూ అమ్మవారిని పూజిస్తూ ఉండేవారు .అలా గురుదేవులు పీఠమును వారి గృహము లో రెండవ అంతస్తు లో ప్రారంభించారు.టీ.వీ లలో ఉపన్యాసాలు,శ్రీ చక్ర అర్చనలు ,అమ్మ ఉపాసన,భక్తుల తో గురువు గారు సమయం లేకుండా ఉండేవారు . ఇలా అమ్మ సేవ లో ఉన్న గురువు గారికి మరో సారి లలితా దేవి స్వప్న దర్శనము ఇచ్చి విగ్రహ ప్రతిష్ఠ చేయమని చెప్పారు. గురుదేవులు అమ్మ కరుణకు పొంగిపోయారు. వెంటనే తిరుపతికి ప్రయాణమయ్యారు ,తిరుపతి లో దత్త పీఠం నిర్వహణ అధికారి శ్రీ చెరుకూరి కృష్ణ గారి ద్వారా శ్రీ గణపతి, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి ,శ్రీ లలితా పరా భట్టారికా దేవతా విగ్రహములను తయారుచేయమని శిల్పికి కొంత సొమ్మును ముట్టజెప్పి వెళ్లారు.విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ప్రయాణంలో తోడుగా ఉన్న గరికపాటి రవిశంకరమల్లావధాని గారు ₹3000 విగ్రహ ప్రతిష్ఠకు విరాళంగా ఇచ్చారు. ఆషాడ శుద్ధ దశమి నాటికి విగ్రహములు పీఠమునకు వచ్చాయి.ఈ విగ్రహాలు కేవలం రెండు అడుగులు మాత్రమే. ఆషాడ శుద్ధ ఏకాదశినాడు స్వగృహములో గురుదేవులు అంగరంగ వైభవంగా ప్రతిష్ఠ చేసారు, వచ్చేవారి కష్టములు తొలగి శుభాలు కలుగుతుండటంతో భక్తుల సంఖ్య తక్కువ కాలంలోనే పెరిగింది

.. ఇంకా ఉంది